# Eenadu

## ఏపీపీఎస్సీ ద్వారానే ఆచార్యుల ఎంపిక రాత పరీక్ష

ఏపీపీఎస్సీ ద్వారానే విశ్వవిద్యాలయాల సహాయ ఆచార్యుల ఎంపిక రాత పరీక్షలు జరపాలన్న నిర్ణయం మార్పులేదని మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. తొలుత విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నేతృత్వంలో కమిటీలు ఏర్పాటు చేసి జరపాలనుకున్నా, వారిపై పడే అదనపు పని భారాన్ని దృష్టిలో ఉంచుకుని నియామకాల కోసమే ప్రత్యేకంగా ఏర్పడ్డ ఏపీపీఎస్సీ ద్వారా రాత పరీక్షలు జరపనున్నట్లు తెలిపారు. మౌఖిక పరీక్షలు మాత్రం విశ్వవిద్యాలయాల నేతృత్వంలోనే జరుగుతాయని తెలిపారు.